కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన ఎంజీఆర్

విశాలాంధ్ర - పాతపట్నం: వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కలిశారు. పాతపట్నం నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చెయ్యాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష

విశాలాంధ్ర -నరసన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు రైతులు పరిష్కారం చేసుకోవాలని శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో భూ సమస్యలకై సుమారు 50కి పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అలాగే తుఫాన్ ప్రభావానికి రైతులు పండించిన ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు అందజేస్తున్నామని, పొలంలో, కల్లంలో వరి కుప్పలు, ధాన్యం బస్తాలు ఉన్నట్లయితే మండల కేంద్రంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం నుండి టార్పాలిన్లు రైతులు పట్టుకొని వెళ్ళి, ధాన్యం వర్షానికి తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.సత్యన్నారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ లేబరేటరీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో అఖిల భారత సాంకేతిక విద్యామండలి, ఏపీవీఎల్ ఇంటర్నేషనల్ గరగాన్ (న్యూ ఢిల్లీ) సంయుక్తంగా డ్రోన్ లేబరేటరీ ఏర్పాటుకు ఇద్దరు సభ్యులు గల కమిటీ శుక్రవారం కళాశాలను సందర్శించింది. సాగర్ చాబ్రా (ప్రాజెక్ట్ విభాగం వైస్ ప్రెసిడెంటు) సాక్షి (ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్)తో కూడిన బృందం కళాశాలలో మైదానం, కంప్యూటర్ లేబ్స్ తరగతి గదులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 47 లేబరేటరీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు లేబరేటరీలు మంజూరయ్యాయని చెప్పారు. ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ లేబరేటరీని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం తొలివిడత రూ.35 లక్షలు, రెండో విడతగా రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. దీనివల్ల కళాశాలతో పాటు ఇతర కళాశాలల ఆధ్యాపకులు, విద్యార్థులు శిక్షణ పొందే వీలుందన్నారు. జిల్లాలో డ్రోన్ సాంకేతిక అభివృద్ధి చెందు తుందని చెప్పారు. వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాలకు దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఇప్పిలి కిశోర్, బెండి కార్తీక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీవి రమణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

వరి పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పండిన వరి పంట నష్టపోకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం సేకరణ లో కొంతవరకు జాప్యత ఎదురవుతున్నాయని. రైతులు ఎటువంటి భయాందోళన చెందనవసరం లేదని కలెక్టర్ అభయమిచ్చారు.. తడిసి ముద్దయిన.. రంగు మారిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. పొలాల్లో ఉన్న వరి పంట సురక్షితంగా ఉండేందుకు తార్పాన్స్ సరఫరా చేస్తున్నామని. అవసరమైన రైతులు సంబంధిత మండల రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. నిన్నటికి జిల్లాలో 16.5 మిల్లీ మీటర్లు వర్షం నమోదు అయిందని ఈ రోజు జిల్లా అంతటా గత రాత్రి నుండి ఎడతెరువు లేకుండా వర్షం కురుస్తుందన్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస, నరసన్నపేట నియోజక వర్గాల పరిధిలో కొంతవరకు వరికోతలు చేసిన ధాన్యం పొలాల్లో ఉందని ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో రైతులు పండించే ధాన్యాన్ని వరి కుప్పల రూపంలో పొలాల్లో సురక్షితంగా వుంచుకున్నారన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని రైతులకు కొంత వరకు ఇబ్బందులు ఉన్నాయని అట్లాంటి వారి కొరకు జలవనరుల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. తుఫాన్ ప్రభావం వల్ల శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని దీని కొరకు జాయింట్ కలెక్టర్ సారధ్యంలో ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 70 శాతం వరి కోతలు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి: కవిటి మండలం చిన్నకర్రివాని పాలెం గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామస్తులు శుక్రవారం ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 2018లో తిత్లీ సమయంలో హడావుడిగా విద్యుత్ వైర్లు మార్పు చేశారని అవి పూర్తిగా పాతబడిపోవడంతో తరచుగా వైర్లు తెగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడమే కాకుండా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉందని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావుని ఫోన్లో సంప్రదించి కొత్తవైర్లు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, చిన్నకర్రివాని పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - హిరమండలం: వస్తువులు వినియోగించే ప్రజలు ప్రతీ నిత్యం ఆన్‌లైన్‌లో ఖరీదు అయిన వస్తువులతోపాటు నిత్యావసర వస్తువులు విరివిగా కొనుగోలు చేస్తున్నారని లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మోసపోడానికి ఎక్కువగా అవకాశం ఉందని శ్రీకాకుళం జిల్లా వినియోగదారుల జనరల్ సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం హిరమండలంలోని అందవరపు వీధిలో వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎవి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు చట్టాలపై అవగాహనతోపాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో వినియోగదారులకు న్యాయం జరుగుతుందన్నారు. వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు మోసపోతే వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాలని పిలుపునిచ్చారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ఉపాధి హామీ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గుత్తేదారులకు చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, గుత్తేదారులతో ఆయన ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉపాధి హామీ పై మంజూరు చేసిన పనులలో అవసత్వం లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు బిల్లులు అప్ లోడ్ చేయాలని చెప్పారు. బి.టి., సి.సి. రోడ్లు, తదితర పనులు వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేసి పూర్తి చేయాలన్నారు. ప్రతీ వారానికి పనుల పురోగతిలో తేడా ఉండాలని తెలిపారు. పనులు పురోగతి పై వారం వారం సమీక్షిస్తానన్నారు. పనులు పూర్తి చేసేస్తే మరిన్ని పనులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఈఈలు ఎస్.రామకృష్ణ, సూర్య ప్రకాష్, డిఈలు, ఎఈలు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో పని చేస్తున్నానని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం మండల ప్రజా

పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలు శాశ్వతం కాదని, అభివృద్ధి లక్ష్యమని ఆయన అన్నారు. పలు అంశములపై ఆయన అధికారుల ద్వారా ఆరా తీశారు. ప్రభుత్వం మంజూరు చేసే పనులను సకాలంలో చేపట్టాలని దీనికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, ఎంపీడీవో కే.అప్పలనాయుడు, పంచాయతీ విస్తరణ అధికారి పి.ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

డబార్ సింగికి రూ.2.30 కోట్లతో హాస్టల్ మంజూరు

విశాలాంధ్ర - మందస: కేంద్ర ప్రభుత్వం దేశంలో మారుమూల పల్లెల్లో నివసించే గిరిజనులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తోంది. దీని ఫలితంగా మండలం డబార్ సింగి గిరిజన గ్రామంలో రూ.2.30 కోట్లతో హాస్టల్ భవనం నిర్మించేందుకు ప్రతిపాదించింది. ఈ విషయమై గతంలో మందస మండలం బోగబంద పంచాయతీ గిరిజన గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు లేకపోవడంతో పిల్లలు చదువుకు దూరమయ్యారని, ఇక్కడి పరిస్థితులను జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు, నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్, దిలీప్ కుమార్ పాణిగ్రాహి, కోన కృష్ణా రావు,దువ్వాడ వంశీ కృష్ణ చౌదరి, నందిగాం ధర్మారావులు అధ్యయనం చేసి పాఠశాల కోసం జిల్లా సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారికి నివేదిక సమర్పించారు. దాని ఫలితంగానే నేడు కేంద్ర ప్రభుత్వం మొదటగా రూ.2.30 కోట్ల తో 60 బెడ్స్‌తో హాస్టల్ మంజూరు చేసిందని డాక్టర్ దుర్గారావు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధి దిశగా పీఎం-జన్‌మన్ పథకాన్ని ప్రధాని మోదీ బిర్సాముండా జయంతి నాడు ప్రారంభించారని అన్నారు. త్వరలోనే వసతి గృహ నిర్మాణానికి విద్యాశాఖ శ్రీకారం చుడుతుందన్నారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

విశాలాంధ్ర - పలాస: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగము ఆధ్వర్యంలో శుక్రవారం జెండర్ సెన్సిటైజేషన్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా విద్యార్థులు శ్రీ సాయి సరస్వతి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఇతరులు ఎవరైనా వారితో అసభ్యంగా ప్రవర్తించిన విషయాన్ని తల్లికి, మహిళా ఉపాధ్యాయురాలకు తెలియజేయాలని అన్నారు. బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని, మహిళల ఆరోగ్యం కోల్పోతారని అన్నారు. ముఖ్యంగా రక్తహీనత పోషకాహార లోపాలు వంటి వాటితో బాధపడుతూ బలహీనమైన శిశువులకు జన్మనిస్తున్నారని, ప్రసూతి మరణాలు అధికంగా సంభవిస్తున్నాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ ఏ.సునీత, సభ్యులు ఆర్.దీపకుమారి, కే.రోజా రాణి పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - పొందూరు: మండల కేంద్రం పొందూరులో టీడీపీ ముమ్మర సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్నారు. పొందూరు పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి కాలేవు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలోని 103, 101 బూత్ నంబర్ పరిధిలో గల ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టారు. సభ్యత్వ నమోదుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కొత్త సభ్యత్వాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు ప్రతినిధి రాంబిల్లి రాంబాబు, బనిశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాలకు పక్కా భవనాలు మంజూరయ్యేనా...!

విశాలాంధ్ర - కొత్తూరు: దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు. ఆ గ్రామాలకు ప్రజలు ఎన్నుకొనే పంచాయతీలు పాలక మండలాలకు, కార్యాలయాలకు భవనాలు అవసరం ఎంతైనా ఉంది. కానీ చాలా పంచాయతీల కార్యాలయాలకు ఇంతవరకు పక్కా భవనాలు సమకూర లేదు. కొత్తూరు మండలంలో మొత్తం 43 పంచాయతీలకు గానూ 22 పంచాయతీలకు మాత్రమే కార్యాలయ భవవనాలు ఉన్నాయి. 2020లో కొత్తగా ఏర్పాటైన అదంగి, కారిగూడ, ఇరపాడు గూడ, కౌశక్యాపురం, మెట్టూరు బిట్1, మెట్టూరు బిట్ 2 మెట్టూరు బిట్ 3, గూనంద్ర, ఆర్ ఆర్, కాకరగూడ, కర్లమ్మ ఆర్ ఆర్ పంచాయితీలకు 2021లో ఎన్నికలు కూడా జరిగాయి. గ్రామ కార్యదర్శులను కూడా ప్రభుత్వం నియమించింది. అయితే కలిగాం, హంస, నీలకంటాపురం పంచాయతీలకు కూడా కార్యాలయ భవనాలు లేవు. దీంతో పంచాయతీ సభ్యుల సమావేశాలకు గానీ, కార్యదర్శులకు గ్రామ పంచాయతీ రికార్డులను భద్రపరచడానికి ఇబ్బందులున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

వర్షపు నీటి నిల్వలు లేకుండా చూడండి

విశాలాంధ్ర -ఆమదాలవలస: వరి పొలాల్లో వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీడి రాధా, ఎంపీడీవో రోణంకి వెంకట్రావు అన్నారు. కారణంగా రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిశీలించేందుకు శుక్రవారం అక్కులపేట, ఎస్ ఆర్ సి పేట తదితర ప్రాంతాల పంట పొలాలను పరిశీలించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం, అలాగే వరి చేను కుప్పలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి పంట కోసి కుప్పలలో వున్న ధాన్యం మొలకెత్త కుండా ఉండాలి అంటే కుప్ప పై భాగంలో ఒక కిలో ఉప్పుని చల్లుకోవాలని వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు రైతులకు సూచించారు. అలా చెయ్యటం వలన మొలకలు రాకుండా, గింజలు రంగు మారకుండా ఉంటాయి అని తెలిపారు. అలాగే వర్షపు నీరు చేరి పొలాలలో ఉన్న చేను కుప్పలు తడిసిపోకుండా ఉండాలంటే నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టాలని తెలిపారు. పంటను కాపాడుకునేందుకు రైతులకు సూచనలు సలహాలు అందించారు. తొగరం, కలివరం, తోటాడ, చీమలవలస, కొర్లకోట, కొత్త వలస గ్రామాల్లో పర్యటించి రైతులకు సలహాలు సూచనలు అందించారు. వారితోపాటు సచివాలయ సిబ్బంది రైతులు ఉన్నారు.

రైతు కోసం అధికారి తాపత్రయం

విశాలాంధ్ర-సోంపేట: జోరుగా కురుస్తున్న వానలు, విపరీతంగా వీస్తున్న చలిగాలులు, మరోవైపు పొలాల్లో తడిసిపోతున్న రైతుల ధాన్యాలు ఇలా రైతులు పడుతున్న బాధలను గుర్తించి వారికి ఏదో విధంగా వ్యవసాయశాఖ ద్వారా సహాయపడాలన్న తాపత్రయమే మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తిది. ఆయన కూడా స్వతహాగా రైతు కావడంతో శుక్రవారం కురుస్తున్న ఏకధాటి వర్షానికి సైతం లెక్క చేయకుండా మండలంలో అనేక గ్రామాలను తిరిగారు. గొడుగు చేత పట్టుకుని పొలాల్లోకి వెళ్లి రైతులను అప్రమత్తం చేశారు. ఇప్పటికే నూర్పు జరిగిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా ధాన్యపు మిల్లులకు చేరేలా సహాయపడ్డారు. అటు మిల్లుల యాజమాన్యాలతో సివిల్ సప్లయ్ అధికారులతో రైతు సహాయకేంద్రాల సిబ్బందితో చర్చలు జరుపుతూ అనేక గ్రామాల నుంచి ఎంతో మంది రైతుల ధాన్యాన్ని వర్షంలో తడవకుండా మిల్లులకు చేరేలా నర్సింహమూర్తి చూపిన చొరవ ఎనలేనిది. వరిచేను కుప్పలు వర్షంలో తడుస్తున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేసి చేను కుప్పలపై పరదాలను కప్పించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 9వేల ఎకరాలలో కోతలు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు 3562 టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. వర్షం తగ్గిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయాధికారి చర్యల పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

పెనుబర్తి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

విశాలాంధ్ర - పొందూరు: మండలం పెనుబర్తి పంచాయతీ సర్పంచ్ తమ్మినేని ఝాన్సీ చెక్ పవర్ను రద్దు చేసినట్లు ఎంపీడీవో ఎం.మన్మధరావు తెలిపారు. పంచాయతీ ఖాతా నుంచి తీర్మాణం, పంచాయతీ కార్యదర్శి సంతకం లేకుండా రూ.లక్ష రూపాయలను తన సొంతానికి వాడుకున్నట్లు రుజువు కావడంతో డీపీవో చెక్పవర్ను రద్దు చేసారన్నారు. పంచాయతీ తీర్మాణం లేకుండా నిధులు డ్రా చేసినట్లు పంచాయతీ వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై నవంబరు 28వ తేదీన డిఎల్పీనో పెనుబర్తి గ్రామంలో ఫిర్యాదుచేసిన వార్డు సభ్యుల ముందు విచారణ చేపట్టారు. విచారణలో వార్డు సభ్యులు చేసిన ఆరోపణలు రుజువు కావడంతో చెక్ పవర్‌ను రద్దు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

సోషల్ మీడియా పేరుతో తప్పుడు కేసులు: ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర - టెక్కలి: ఎలాంటి అవినీతి కేసులు పెట్టలేక సోషల్ మీడియా పేరుతో తప్పుడు కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుత డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలతో దూషించారని స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇటీవలే దువ్వాడకు 41 నోటీసులు స్థానిక పోలీస్ వారు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం టెక్కలి పోలీస్ స్టేషన్‌కు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురితో కలిసి విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం దువ్వాడ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. గతంలో కూడా తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు టెక్కలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని దానిపై పోలీసులు పట్టించుకోవడంలేదని ముమ్మాటికి దీనికి అధికార దుర్వినియోగమే కారణమని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన నాయకులు అధికార దుర్వినియోగం చేస్తున్నారని వాపోయారు. ఎన్ని కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు.

వరి కుప్పలు తడవకుండా టార్పాలిన్లు పంపిణీ

విశాలాంధ్ర -నరసన్నపేట: మండలంలో వరి కుప్పలు, ధాన్యం తడవకుండా వ్యవసాయశాఖ టార్పాలిన్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మండలంలోని చిక్కాలవలస తదితర గ్రామాల్లో రైతులకు చెందిన వరి కుప్పలు, ధ్యానం బస్తాలు వర్షాలకు తడవకుండా టార్పాలిన్లు వేసి, భద్రత కల్పించారు.

ఈ విషయమైన మండల వ్యవసాయ శాఖాధికారి, కె.సునీత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు 500టార్పాలిన్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉంచారన్నారు. రైతుల కళ్ళాల మీద వరి కుప్పలు, ధాన్యం బస్తాలు ఉన్నట్లయితే ఈ భారీ వర్షాలకు తడవకుండా రైతులు రూ.1000 ముందస్తుగా కట్టి, టార్పాలిన్లు తీసుకువెళ్ళి, వర్షం తగ్గిన తర్వాత టార్పాలిన్లు తహశీల్దార్ కార్యాలయానికి అందచేస్తే, వెయ్యి రూపాయలు మళ్ళీ రైతులకు అందచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో, చక్రవర్తి, రైతు సేవా కేంద్రం, వి.ఏ.ఏ, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర - ఆముదాలవలస: వ్యవసాయ అనుబంధ రంగాలైన చేపల పెంపకం వాటి ద్వారా వచ్చే ఉత్పత్తులకు విలువ జోడించి నప్పుడే అధిక లాభాలను పొందవచ్చని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి అన్నారు. ఖుషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చేపలతో నాణ్యమైన ఉత్పత్తుల తయారీ పై మత్స్యకార మహిళలకు శిక్షణ కార్య క్రమంలో మాట్లాడారు. జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చేపల ఎగుమతి ద్వారా దేశం ఆదాయం పొందుతున్నప్ప టికీ దేశీయంగా వినియోగం పెంచడానికి నాణ్యమైన ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ సదుపాయా లు అవసరమని ఆ దిశగా విజన్ 2047 డాక్యు మెంట్ తయారీ అమలుపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు డాక్టర్ నేతాజీ జిల్లాలో ఉన్న అపార మత్స్య సంపద నీటి వనరులను వినియోగించుకున్నట్లయితే వలసలు నివారణ చేయవచ్చని తెలిపారు. మత్స్య శాస్త్రవేత్త సిహెచ్ బాలకృష్ణ ఉత్పత్తుల తయారీ విధానాలు మెలకువలు తెలియజేశారు. చేపల పెంపక విధానంపై బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఫ్ సంస్థ నుండి సన్యాసి రావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, సంతోష్ మత్స్య అధికారులు మత్స్యకార మహిళలు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

విప్లవ కవి సాంస్కృతికోద్యమ యోధుడు 'పాణిగ్రాహి' స్మారక సభకు తరలిరండి

విశాలాంధ్ర-మందస: విప్లవ కవి, సాంస్కృతికోద్యమ యోధుడు సుబ్బారావు పాణిగ్రాహి స్మారక సభకు ప్రజలు తరలిరావాలని ఏడు విప్లవ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలం గంగువాడ, టి.గంగువాడ, రాంపురం, బేతాళపురం లక్ష్మీపురం, రట్టి, బిడిమి గ్రామాల్లో ప్రజా సంఘాలు ప్రచారం నిర్వహించారు.సుబ్బారావు పాణిగ్రాహి అమరత్వానికి యాభై ఐదేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా 'పాణిగ్రాహి పోరాట జీవితం - వర్తమాన ప్రాసంగికత - ప్రాధాన్యం ' అనే అంశంపై ఏడు విప్లవ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 22వ తేదీన ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీకాకుళం దరి పెద్దపాడు వానవానిపేటలో 'పాణిగ్రాహి' స్మారక బహిరంగను నిర్వహిస్తున్నట్లు ఏఐకెయంయస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ , పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏడు విప్లవ ప్రజా సంఘాల పక్షాన వారు పిలుపునిచ్చారు. ఏ ఐ కె యం యస్, ఐ ఎఫ్ టి యు, పీవోడబ్ల్యు, అరుణోదయ, పీవైయల్, పీ డీ యస్ యు, ప్రగతిశీల దళిత వేదిక సంస్థలు ఉమ్మడిగా ఈ సభా నిర్వహణ బాధ్యతను వహిస్తున్నాయని చెప్పారు. ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విప్లవ స్ఫూర్తితో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో సుబ్బారావు పాణిగ్రాహి ఆటా, పాటా, మాటా తూటాల్కె పేలి విప్లవ పోరాట చరిత్రగా నిలిచిపోయిందన్నారు. పెన్నూ, గన్నూ ఏకం చేసి, విప్లవించిన ధీరుడు పాణిగ్రాహి అని అన్నారు. ప్రజా కవిగా, ప్రజా కళాకారునిగా, విప్లవ సాంస్కృతికోద్యమ యోధునిగా వీరోచిత కర్తవ్యంతో పాణిగ్రాహి పోరాటంలో ధ్రువతారగా నిలిచారన్నారు. ఏ ఐ కె యం యస్ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమతో పాటు ఏఐకెయంయస్ నాయకులు రాపాక మాధవరావు, ఐ ఎఫ్ టి యు నాయకులు బర్ల గోపి,పోతనపల్లి మల్లేశ్వరరావు, పీవోడబ్ల్యు జిల్లా కోశాధికారి బర్ల జానకమ్మ మాట్లాడుతూ శ్రీకాకుళ విప్లవోద్యమం మీద రాజ్యం నిర్బంధాన్ని ప్రయోగించినప్పుడు, తన భుజాన జముకును వేసుకొని రాష్ట్రవ్యాప్తంగా జముకుల కథను ప్రదర్శించి ప్రజల మద్దతును కూడగట్టిన పోరు ధీరుడు పాణిగ్రాహి అని కొనియాడారు. 1969 డిసెంబరు 22న మందస దరి రంగోమెటియా కొండల్లో సుబ్బారావు పాణిగ్రాహిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో అప్పటి కాంగ్రెస్ నియంత పాలకులు అమానుషంగా కాల్చి చంపారనీ పాణిగ్రాహితో పాటు నిర్మల, ఉమారావ్, రమేష్ చంద్ర, అంకమ్మ, సరస్వతి ఆరోజునే (1969 డిసెంబర్ 22న) అమరత్వం చెందిన విప్లవ పోరాట ధ్రువతారలయ్యారని తెలిపారు. నేడు పాణిగ్రాహితో సహా ఆరుగురు విప్లవ యోధుల అమరత్వానికి యాభై ఐదేళ్ళు కావస్తున్న సందర్భంగా.... స్మారక సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు కొమర వాసు, సిత్త గున్నయ్య, సంతోష్ నారాయణ, కృష్ణారావు, సోమేశ్వరరావు దమయంతి, జ్యోతిలక్ష్మి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశయన చైతన్య దీపిక క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సోంపేట: శ్రీశయన సామాజిక వర్గంలో చైతన్యం నింపడంతో పాటు శ్రీశయన విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న చైతన్య దీపిక సంస్థకు మాజీ మంత్రి గౌతు శివాజీ అభినందలు తెలిపారు. సామాజిక స్పృహతో సంస్థ చేస్తున్న

కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమన్నారు. ప్రతీ ఏటా విద్యార్థులకు అందిస్తున్న ప్రతిభా పురష్కాల వల్ల విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు చదువులో పోటీతత్వం పెంపుదించే విధంగా వారిలో సిద్ధం చేస్తున్నారన్నారు. ఈక్రమంలో శ్రీశైన చైతన్య దీపిక సంస్థ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను గౌతు శివాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవాడ మోహనరావు, కార్యదర్శి దుద్ది బాలరాజు, బీన ఆనంద్, బల్ల బాబురావు, బల్ల జానకిరావు, బంజు లోకనాదం, దుద్ది బాలరాజు, బల్ల కాంతారావు, బీన ప్రదీప్, దూగాన లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

"కురుస్తున్న వర్షాలకు" రైతులు అప్రమత్తంకండి

విశాలాంధ్ర-పొందూరు: అల్పపీడన ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పొందూరు మండల ప్రత్యేక అధికారి కె.లోకేష్ తెలిపారు. పొందూరు మండలంలోని తుంగపేట,గోరింట పరిసర ప్రాంతాలలో శుక్రవారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచన చేశారు. అలాగే పెనుబర్తి వద్ద గల రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు కురుస్తున్న వర్షాలు పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. దీంతోపాటు ఎంపీడీవో మీసాల మన్మధరావు, ఏపీఓ పైల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

అంతర పాలిటెక్నిక్ మూడో రోజు క్రీడా పోటీలు వాయిదా

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) లో మూడు రోజుల పాటు నిర్వహించాల్సిన అంతర పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీ. -2024 శుక్రవారం జరగాల్సిన మూడో రోజు పోటీలు వర్షం కారణంగా వాయిదా వేసినట్టు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు కబడ్డీ, ఖో, ఖో, వాలీబాల్ తదితర ఫైనల్ పోటీలు ఇంకా జరగాల్సి ఉందన్నారు. ఈ పోటీలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు.

ఆన్‌లైన్‌లో ఇంటి పన్నులు చెల్లించాలి

డీఎల్‌పీఓ ఐ.వెంకటరమణ



విశాలాంధ్ర - నరసన్నపేట: మేజర్ పంచాయతీలోని ఇంటికి చెందిన పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించాలని డీఎల్‌పీఓ ఐ.వెంకటరమణ అన్నారు. శుక్రవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని డీఎల్‌పీఓ సందర్శించి రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో ఇంటి పన్ను చెల్లించే విధంగా మేజర్ పంచాయతీలో కూడా ఇళ్ళకు చెందిన పన్నులను ఆ ఇంటి యజమానులు ఆన్‌లైన్‌లో చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈ.వో పి.ద్రాక్షాయిణి, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద అభాగ్యులను ఆదరించండి

-ప్రముఖ వైద్య నిపుణురాలు పైడి సింధూర పిలుపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఆపన్న హస్తం కోసం ఎదురుచూసే నిరుపేద అభాగ్యాలను ఆదరించి వారికి భరోసాగా నిలవాలని ప్రముఖ వైద్య నిపుణురాలు, సింధూర హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పైడి సింధూర పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల మండలం, తమ్మినాయుడుపేట గ్రామానికి చెందిన యతిరాజుల ఢీల్లేశ్వరరావు నరాలకు సంబంధించిన అంతుచిక్కని వ్యాధితో బాధపడుతూ యావత్తు తన కుటుంబాన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఒక పూట భోజనం కూడా తినే పరిస్థితి లేదు. నరాలకు సంబంధించిన అంతుచిక్కని వ్యాధితో బాధపడుతూ ఈ ఏడాదిలోనే తన ఇద్దరు పిల్లలు, తండ్రిని కోల్పోయాడు. భార్య ఉన్నా అనుకోని పరిస్థితుల్లో తన కాలు విరిగిపోవడంతో ఇంటిలో పనిచేసేందుకు కూడా కష్టతరంగా మారింది. ఈ దీనపరిస్థితిని తెలుసుకున్న కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ మీడియా కన్వీనర్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సభ్యులైన సీపాన రమేష్ కుమార్ ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. తాను ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఏర్పాటు చేయగా తన మిత్రులు సహాయ సహకారాలతో నూతన వస్త్రాలతో పాటు మరో నెలకు సరిపడా 7వేలు రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ మేరకు శుక్రవారం తమ్మినాయుడుపేట గ్రామంలో ఉన్న ఢిల్లీశ్వరరావు గృహాన్ని సందర్శించి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పైడి సింధూర చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ స్థితిగతులను, ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ సింధూర అడిగి తెలుసుకున్నారు. అరుదుగా కనిపించే ఇటువంటి నరాలకు సంబంధించి వ్యాధి వలన మనుషుల ఆయుష్ కొంతకాలం మాత్రమే ఉంటుందన్నారు. ఈ వ్యాధి బయటపడినప్పటి నుండి వారి జీవన స్థితిగతులు చాలా అధ్వానంగా, దయనీయ స్థితిలో ఉంటాయని తెలిపారు. ఢీల్లేశ్వరరావు కు సంబంధించి ప్రత్యేక వైద్యం కోసం తాను ప్రయత్నం చేస్తానని హామీని ఇచ్చారు. తన ఆయుష్షును పెంచేందుకు తన వంతు సహకారం ఉంటుందని ఆ కుటుంబానికి సింధూర భరోసా కల్పించారు. కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైడి నవీన్ మాట్లాడుతూ డిల్లీశ్వరరావుకు ప్రభుత్వం తరఫున పింఛన్ అందేలా కృషి చేస్తానని హామీను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్స్ హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసి నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సమాజంలో అన్ని వర్గాల వారితో సమానంగా ట్రాన్స్ జెండర్స్ కు హక్కులు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసి నాయుడు అన్నారు. మీ సమస్యల మీరే పరిష్కరించుకోవాలి అని.. ఇందుకు అనుగుణంగా చైతన్యవంతులు కావాలని పిలపునిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ట్రాన్స్ జెండర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది ట్రాన్స్ జెండర్స్ సొంత ఇల్లు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు మీ కోసం గృహనిర్మాణశాఖకు కలెక్టర్ కు రికమండ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఒక రేషన్ కార్డుకి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేస్తారని రెండవ ఇల్లు కావాలంటే మీరు ప్రత్యేకంగా కార్డు తీసుకోవాలన్నారు. ఫింఛను రానివారు మా దగ్గరికి వస్తే దరఖాస్తు చేస్తామని అన్నారు. సమావేశలకు తూచా తప్పకుండా హాజరవ్వాలని చట్టం నిర్దేశించిన మేరకు అన్ని రకాల పథకాలు ట్రాన్స్ జెండర్స్ కు అందించేందుకు చర్యలు తీసుకుంటామని సీనియర్ సివిల్ జడ్జి హామీ ఇచ్చారు. చదువుకున్న వారికి ఎవరు ఉద్యోగం కావాలంటే పేపర్ ప్రజెంట్ చేసేన ముఖ్యం అన్నారు. ట్యాన్ జెండర్స్ లో అవగాహన పెంపొందించాలని.డిఎల్ఎస్సి తరపున ట్యాన్ జెండర్స్ కోసం మేమున్నాం అని ట్యాన్ జెండర్స్ ప్రతి ఒక్కరికి ఐడి కార్డ్స్ ఉండాలన్నారు. ట్యాన్ జెండర్స్ తో స్కిల్ డ్రైవ్ పెడదాం అన్నారు. ఎవరికి ఏ స్కిల్ కావాలన్నా నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ ఎబిల్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ కె కవిత, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె సుధా, డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వి సాయికుమార్, సీనియర్ న్యాయవాది ఇందిరా ప్రసాద్, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రసాద్, మల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనకు డెమోక్రటిక్ అసోసియేషన్ పోరాటం

- రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుగుబెల్లి కిరణ్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ సంఘం 69/21 శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక క్రాంతిభవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు జోసెఫ్ కిషోర్ ఆదేశాలు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుగుబెల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన డెమోక్రటిక్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీకాకుళం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు ఎక్కడ అన్యాయం జరిగినా పోరాడేది డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ యూనియన్ అని, ఇటు ప్రభుత్వానికి అటు ఉద్యోగులకు మధ్య వారధిగా నిలిచి ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో మన యూనియన్ ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం, పై అధికారులు మనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ మన హక్కులను కాపాడుకోవాలని ఆయన తోటి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కులకు భంగం కలిగితే వాటిని తిరిగి సాధించుకోవడానికి ఎంతవరకైనా వెళతామని భాధ్యతలు సక్రమంగా

నిర్వహించాలని పదే పదే సహచరులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పూర్తి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా రవి సాహు, ప్రధాన కార్యదర్శిగా బి.రామ్మోహన్ రావు, కోశాధికారిగా పి.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రోహిత్, ఫరూక్, బి మోహన్, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రావు, కల్యాణి, నవీన్. లు ఎన్నిక కాగా మరి కొంతమందిని కమిటీలోనికి వారి పని విధానాన్ని చూచి తీసుకుంటామన్నారు. అలాగే త్వరలోనే మండల కమిటీలను వేసి తోటి ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని ఎన్నికైన కమిటీకు చూసించారు. వీరికి హాజరైన ఉద్యోగులు అందరూ శు భాకాంక్షలు తెలిపారు.

బంక్ ఆవరణలో అనుమతుల్లేని నిర్మాణం...!

- కమర్షియల్ కట్టడం,, నిబంధనలు పట్టని వైనం
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- సేవ పేరుతో అక్రమం
- పెద్ద ఎత్తున ముడుపుల అభియోగం
- పట్టించుకోని పాలకులు
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: కనీస అనుమతులు లేకుండా పెట్రోల్ బంకు ఆవర ణలో కమర్షియల్ భవన నిర్మాణం పనులు చేస్తు న్నప్పటికీ మున్సిపల్ అధికారులు కనీస చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. పెట్రోల్ బంక్ ఆవరణలోనే కిందిన బేకరీ, ఫస్ట్ ఫ్లోర్ లో కళ్యాణ మండపం నిర్మాణ పనులు జరుగుతు న్నాయి. కనీస నిబంధనలు పాటించకుండా నిర్మా ణాలు జరుగుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కనీస చర్యలు చేపట్టకపోవడం వెనుక పెద్ద మొత్తంలో ముడుపులు చేతులు మారాయి అన్న అభియోగాలు వినిపిస్తున్నాయి. పట్టణం ఆరో వార్డు ప్రధాన రహదారి కి ఆనుకొని నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పత్త లేదు. భారత్ పెట్రోలియం డీలర్ కు ఆ స్థలాన్ని లీజికి ఇచ్చారు. అందులోనే బేకరీ, కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు యాజమాన్యం తీసుకుంది. లీజు పత్రం రద్దు కాకుండానే అదే బొంకు ఆవరణ లో పార్కింగ్ ప్లేస్ గా నిర్ణయించి నిర్మాణాలు చేస్తు న్నారు. ఇటువంటి అక్రమ కట్టడాల వలన భారీ వాహనాలు ఇంధనం కోసం వస్తే ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. కాకుండా ఆ ప్రాం తంలో ఎటువంటి ప్రమాదం జరిగిన అటు ఇంధ నం కోసం వెళ్ళిన వాహనదారుకు గాని ఇటు పెట్రో ల్ బంక్ యాజమాన్యానికి గాని కనీసం కనీస బీమా సౌకర్యాలు లభించమని నిబంధనలు ఉన్న స్థల యజమాని వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నిర్మాణానికి సంబంధించి ఎటువంటి ప్లాన్ అప్రూవల్ లేదు. అంతేకాకుండా స్థలం భార త్ పెట్రోలియం కు లీజు పత్రం ఉన్నందున ఈ భవ న నిర్మాణాలకు అనుమతులందే అవకాశం లేదు. స్థల యజమాని లీజు గారు వేరు వేరు కావడంతో ఇక్కడ కళ్యాణ మండపం నిర్మాణానికి అనుమ తులు అందవు. భారత్ పెట్రోలియం డీలర్ పేరున లీజు పత్రం ఉంది. అక్కడ ఎటువంటి నిర్మాణం జరిగిన లీజు దారినికే పూర్తి హక్కులు ఉంటాయి. అందుకని స్థల యజమాని పేరిట అనుమతులు అందలేదు. దీంతో రాజకీయ పలుకుబడి ఉపయో గించి తన ఆనియన్ ద్వారా పెద్ద ఎత్తున ముదు పులు చేయి మార్పిడి చేసినట్లు అభియోగాలు వినిపిస్తున్నాయి.

బంకు స్థలం లీజు పత్రం ఎవరి పేరున... భారత్ పెట్రోలియం బంకు నిర్వహిస్తున్న స్థలం ఎవరి పేరును ఉన్నదో తెలియాల్సి ఉంది. భారత పెట్రోలియం డీలర్ పేరున ఇప్పటివరకు ఉన్న లీజు పత్రాన్ని ఇటీవలే రాజకీయ పలుకుబడి ఉపయో గించి తాండ్ర ప్రకాష్ రావు ఆ లీజును తన పేరున తీసుకున్నట్లు తెలుస్తోంది. స్థలం ప్రకాష్ రావు పేరున ఉన్నప్పటికీ లీజు రిజిస్టర్ డాక్యుమెంట్ పెట్రోలియం డీలర్ పేరును ఉంది. ఆ పత్రం తా త్కాలికంగా రద్దుచేసి ప్రకాష్ రావు పేరున రిజి స్ట్రేషన్ చేయవలసి ఉంది. అయితే ఈ ప్రాంతంలో ఈ సమయంలో ఎటువంటి ప్రమాదం సంభవిం చిన ఇన్సూరెన్స్ లు ఏ ఒక్కరికి చెందవు. ఒకవేళ తల యజమాని పేరున రిజిస్ట్రేషన్ అయినప్పటికీ డీలర్ వేరుగా ఉండడం కారణంగా అప్పుడు కూడా ప్రమాద బీమాలు ఎవరికి వర్తించవు. ఈ స్థల వివాదం కారణంగానే ఎటువంటి అనుమ తులు అధికారికంగా టౌన్ ప్లానింగ్ వారు అందిం చలేదు. అందుకు సంబంధించి అందినంత మొత్తం లో నొక్కేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ళ మత్తులోనే యంత్రాంగం జోగుతోం దని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత టి పి ఎస్ ఆధ్వర్యంలో నిర్మాణాలు నిలుపు చేయాలని నోటీసులు అందించారు. కూటమి ప్రభుత్వం అధి కారం చేపట్టిన తర్వాత తిరిగి నిర్మాణాలు చేయ టం వెనుక పెద్ద మొత్తంలో ముడుపులు చేతులు మారాయని తెలుస్తోంది.

అనుమతులు లేని నిర్మాణం... ప్రజాసేవ ముసుగులో అనుమతులు లేని నిర్మాణా లు జరుగుతున్న మున్సిపల్ యంత్రాంగం కనీస చర్యలు చేపట్టడం లేదు. నిర్మాణాలకు కనీసం నిబంధనలు, నియమాలు పాటించడం లేదు. చుట్టూ పెట్టి లా మూసే విధంగా నిర్మిస్తున్న మున్సి పల్ యంత్రాంగం ఎందుకు చర్యలు చేపట్టలేదని విమర్శలు ఉన్నాయి. అనుమతులు లేని నిర్మా ణాల ద్వారా అక్రమాలు జరిగే అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు చేపట్టి ప్రమాదాల నివారించాల్సిన ఆవ శ్యకత ఎంతైనా ఉంది.

గాల్లో పెట్రోల్ బంక్... భారత పెట్రోలియం డీలర్ పేరున ఉన్న లీజు డాక్యుమెంటులను స్థల యజమాని తాండ్ర ప్రకాష్ రావు పేరున పత్రాలు రాసుకున్నట్లు తెలిసింది. 25వ తేదీలోగా స్థల యజమాని పేరున రిజిస్ట్రే షన్ చేసేందుకు కూడా సన్నద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా స్థలం లేకుండా పెట్రోల్ బంకు ఎలా నిర్వహిస్తున్నారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. లీజు పత్రాలు యజమాని పేరున మారడం తో ఈ పెట్రోల్ బంక్ ఇప్పటినుంచి గాలిలోనే నడు స్తుంది. పెట్రోలియం యాజమాన్యం స్థలం లేకుండా పెట్రోలు ను ఎలా విక్రయిస్తున్నారు అన్నది అధికా రులకే ఎరుక. బంకు నిర్వాహణకు ఉండాల్సిన నిబంధనలు లేకుండా పెట్రోల్ సరఫరా నిబంధ నలకు విరుద్ధంగా జరుగుతుందనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఇటువంటి కట్ట డాలపై మున్సిపల్ యంత్రాంగం ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎటు వంటి అనుమతులు లేకుండా కమర్షియల్ భవనాలను అక్రమంగా కొడుతున్న చర్యలు ఎందుకు చేపట్టటం లేదు అన్న అంశంపై మున్సి పల్ ప్లానింగ్ సెక్రెటరీ చింతాడ నవీన్ కుమారును ప్రశ్నించగా నిర్మాణాలు జరుగుతున్నట్టు తనకు తెలియదని ఒకవేళ అటువంటి నిర్మాణం జరిగితే తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు.

విశాలాంధ్ర ▸ శ్రీకాకుళం
పేజి : 3
శనివారం 21, డిసెంబరు 2024

చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య..?

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చిన్నబడాం గ్రామంలో శుక్రవారం ఉదయం అట్టాడ మురళి అనే యువకుడు చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతికి ప్రేమ వివాహమే కారణమా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన కుమారుడుని హత్య చేసి చెట్టుకి వేలాడదీశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మాజీ మంత్రి గౌతు శివాజీ

విశాలాంధ్ర-పలాస: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంను కాపాడుకోవాలని, శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని మాజీ మంత్రి గౌతు శివాజీ అన్నారు. శుక్రవారం పలాస మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గురుదాసుపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తు%శీ% లక్ష్మణ్ కుమార్ తండ్రి కుత్తుమ్ నరసింహమూర్తి ప్రథమ వర్థంతి సందర్భంగా నిర్వహించిన 5కె రన్(బొడ్డపాడు నుండి గురుదాసుపురం) బొడ్డపాడు గ్రామంలో ప్రారంభించారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు మరియు షీల్డ్ అందజేశారు. బిరకట మోక్ష (మొండి రాయవలస) 15000, పళ్ళ సంతోష్ (శ్రీకాకుళం) 10000 నగదు, వి.భాస్కర్‌రావు (పలాస) 5000, దున్న దుర్గాప్రసాద్(గుడ్డి భద్ర) 1000, కె. అభి (లోహరి బంధ)1000, కన్సోలేషన్ బహుమతులు : ఎం.హరీష్ (విజయనగరం)1000, బి సాయి (విజయనగరం) 1000 రూపాయలు నగదుతో పాటు మెమొంట్ లను గురుదాసుపురం గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు పలాస మండలం కిక్కర ఢిల్లీరావు, గురుదాసుపురం గ్రామ కుల నాయుడు సొర్ర ఢిల్లేశ్వరావు, గురుదాసుపురం గ్రామ అభివృద్ధి సంఘం అధ్యక్షులు కుత్తుమ్ రాంప్రసాద్, కుత్తుమ్ ప్రకాష్, మురుపింటి కుమార్ రాజ్, సార జోగారావు, తామాడ అప్పారావు,గర్లం తులసిరావు, బొడ్డు దుష్యంత్,మురుపింటి కామయ్య, జినగ ధర్మారావు , జినగ పురుషోత్తం, సొర్ర ఢిల్లీరావు, మల్లేనా సోమేష్, రాపాక జోగారావు, ఎర్ర వెంకటరావు వ్యాయామ ఉపాధ్యాయులు తవిటయ్య, పద్మాలోచన, రామారావు , లోకేష్ మధు,గజేంద్ర కె. రామారావు, తదితరులు పర్యవేక్షణలో 5కె రన్ నిర్వహించారు.

వర్షంలో నిర్వహించిన ధనుర్మాస మేలుకొలుపులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో పలు వీధుల్లో శుక్రవారం ధనుర్మాస మేలుకొలుపులు నిర్వహించారు. కరగాం పంచాయితీ నారాయణ వలస గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి మేలుకొలుపులు ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ మేలుకొలుపులు వచ్చే జనవరి నెల సంక్రాంతి వరకూ నిర్వహిస్తారు. గత రెండు రోజుల నుండి మండలంలో కురుస్తున్న వర్షాలను లెక్క చేయకుండా వేకువజామున గొడుగులు వేసుకొని మేలుకొలుపులు ప్రారంభించి, ప్రజలు అందించే బియ్యం, నగదులను స్వీకరిస్తూ శ్రీరామ భజనలు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి మేలుకొలుపులు భజన బృందం ఆర్గనైజర్, సత్యవరం నీటి సంఘం అధ్యక్షులు, శిమ్మ లక్ష్మణరావు తన బృంద సభ్యులతో పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం

విశాలాంధ్ర-కవిటి: తమకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి, తమ బిడ్డలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని బల్లి పుట్టుగ బెంతు ఒరియా నాయకులు, సర్పంచ్ ప్రతినిధి రజని కుమార్ దోలాయి అన్నారు.కవిటి మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష తమ సమస్యల పరిష్కారానికి బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 360వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలో బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజిని కుమార్ దోలాయి మాట్లాడుతూ బెంతో ఒరియా సామాజిక వర్గం ప్రజలకు పూర్తి స్థాయిలో కులం,ఉపకులంతో కూడిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ సర్టిఫికెట్ జారీ చేయని కారణంగా బెంతో ఒరియా విద్యార్థులు పోస్టెమ్రిక్ స్కాలర్షిప్(ఫీజురీయంబర్సెమెంట్)కి అనర్హులు కావడంతో వివిధ కాలేజీ యాజమాన్యాలు బెంతో ఒరియా సామాజిక వర్గం విద్యార్థులకి ఫీజులు వెంటనే చెల్లించండి అని ఒత్తిడి చేస్తున్నారనీ, రెక్కాడితే గాని డొక్కాడని బెంతో ఒరియాలు ఇటు ఫీజులు కట్ట లేక అటు పిల్లల్ని చదువులు మానిపించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు ఐ. శ్యామ్యూల్ ఆనంద్ వన్ మ్యాన్ కమీషన్ పరిశీలనలో బెంతో ఒరియా సర్టిఫికెట్స్ జారీ అంశం ఉందని ఇంకా కమిషన్ నివేదిక రాలేదని చెప్పడం పట్ల బెంతో ఒరియా లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ప్రతీ సారి ప్రభుత్వాలు మారినప్పుడల్లా కమిషన్లు వేయడం కమిషన్ రిపోర్టులు బహిర్గతం చేయకుండా బెంతో ఒరియాల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చెయ్యకపోతే ఈ శాంతియుత ఉద్యమం ఉధృతం చేస్తామని మార్కండేయ దోలాయి తెలిపారు.

అన్నదాత గుండెల్లో గుబులు

- పంటను రక్షించుకునేందుకు అపసోపాలు

విశాలాంధ్ర-కవిటి : వాయుగుండం కారణంగా కవిటి మండలంలో వివిధ ప్రాంతాల్లో చిరుజల్లులు పడడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వర్షం పడడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. కోసిన పంటను కుప్పలుగా వేస్తున్నారు. మరి కొందరు కుప్పలు వేసిన పంటలపై టార్పిన్లు కప్పి జాగ్రత్త చేసుకుంటున్నారు.నూర్పు చేసిన ధాన్యంను టార్పిన్లు కప్పి జగ్రత్త చేసుకుంటున్నారు. పండిన పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మండల వ్యవసాయాధికారి బి.దుర్గా ప్రసాద్ పలు గ్రామాల్లో తిరిగి కోసిన పంటను జాగ్రత్త చేసుకోవాలని, ధాన్యంను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలనీ రైతులకు సూచించారు.

22 న నక్షత్ర బాట పూర్తికావిష్కరణ



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఈనెల 22 న ఆదివారం స్థానిక వరం రెసిడెన్సి లో అట్టాడ అప్పలనాయుడు నూతన నవల నక్షత్ర బాట పూర్తికావిష్కరణ శ్రీకాకుళ సాహితి సాహితీ ప్రవంతి ల ఆధ్వర్యంలో జరుగుతుందని నవల రచయిత అట్టాడ అప్పల నాయుడు, సాహితీ ప్రవంతి కన్వీనర్ కేతవరపు శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా గంటేడ గౌర్నాయుడు అధ్యక్షతన జరిగే సభలో ఆంధ్ర యూనివర్సిటీ లా కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ ఎన్ నిర్మల పుస్తకావిష్కరణ చేస్తారన్నారు. మాతృక మాసపత్రిక సంపాదక వర్గ సభ్యురాలు రమాసుందరి నవలను సమీక్షిస్తూ మాట్లాడతారని, శ్రీకాకుళ సాయిధరైతాంగ పోరాట అమరుల వారసులకి ఈ సందర్భంగా ఆత్మీయ అభినందన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు ప్రముఖ రచయితలు కవులు సల్లి ధర్మారావు, చీకటి దివాకర్, గార రంగనాథం, చింతాడ రామారావు, సిరికి స్వామి నాయుడు, మల్లిపురం జగదీష్ , చింతాడ తిరుమలరావు, కంచరాన భుజంగరావు, దాసరి రామచంద్రరావు, ప్రజాసంఘాల నాయకులు వంకల మాధవరావు, కే. నాగమణి, అల్లాడ లక్ష్మీ, వి జి కె మూర్తి, మద్దిల మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మేధావులు కవులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఏకధాటిగా కురుస్తున్న వర్షపు జల్లులు

విశాలాంధ్ర-టెక్కలి: అల్పపీడన ప్రభావంతో శుక్రవారం వేకువజాము నుండి ఏకధాటిగా వర్షం జల్లులు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెక్కలి నియోజకవర్గ ప్రజలు బయటకు వెళ్లలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక, కార్మికులు పనికి వెళ్లలేక ఇలా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క కొన్ని నెలలుగా శ్రమించి రాత్రనక, పగలనక పంట పొలాలలో కాపుకాశి పంటను పండించి తీరా పంట అందే సమయానికి ఇలా అల్పపీడన ప్రభావంతో వర్షం పడి తమ చేతికి అందకుండా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాలలో, కల్లాలో ఓరి కుప్పలు పెట్టినప్పటికీ ధాన్యం తడిసిపోయి గిట్టుబాటు ధర రాకుండా పోతుందని రైతులు హడలిపోతున్నారు. పంట చేతికి అందక నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందో... లేదోనని భయాంతో రైతులు ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్నారు.

నేడే ఘనంగా సత్యసాయి సర్వధర్మ స్థూప ముఖద్వారం

- మందిర రజితోత్సవాలు

విశాలాంధ్ర-పొందూరు: ఆధ్యాత్మిక పరిడవిల్లే పొందూరు బ్రాహ్మణ అగ్రహారం వీధిలో వెలసి ఉన్న సత్యసాయి సేవా మందిరంలో నేటి శనివారం సర్వ ధర్మ స్తూపం నూతన ముఖ ద్వారంతో పాటు మందిర రజితోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆముదాల పలస నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్, విశిష్ట అతిథి గా రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు రఘు పాత్రుని లక్ష్మణరావు, సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగ్ మహిళ సమన్వయకర్త (సత్యసాయి సేవా సంస్థల) తోట అరుణ, సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఐటీ ఇంచార్జ్ ఆర్. కిషోర్, సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర విద్యా జ్యోతి ఇంచార్జ్ ఎస్ ఎస్ వి గురు ప్రసాద్,జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త సకలా భక్తుల అనాది గుప్తల తూపాటు జిల్లా నలుమూలల నుండి ఆధ్యాత్మిక సేవా భక్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు ఈ మహోన్నతమైనటువంటి మందిర రజితోత్సవానికి హాజరవుతున్నట్లు జిల్లా సత్యసాయి సేవా సంస్థ జోనల్ కన్వీనర్ పి.శివన్నారాయణ, సత్య సాయి సేవ సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాల కవితా పోటీల్లో టాప్ టెన్‌లో 'ఉదండ్రావు'

ప్రశంసా పత్రం అందచేసిన 'శ్రీశ్రీ కళా వేదిక'

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త, ఉదండ్రావు రమణబాబు దేశ వ్యాప్తంగా శ్రీశ్రీ కళా వేదిక నిర్వహించిన అంతర్జాలంలో నిర్వహించిన కవితా పోటీల్లో టాప్ టెన్‌లో నిలిచారు. నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతి పెద్ద సాహితీ సంస్థగా పేరొంది, చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తూ, ఐ.ఎస్.ఓ గుర్తింపు పొంది 32ప్రపంచ రికార్డులు సాధించిన మొదటి సాహితీ సంస్థ అయిన శ్రీశ్రీ కళా వేదిక ధరిత్రి దినోత్సవం సందర్భంగా అంతర్జాలంలో కవితా పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా అనేక మంది పాల్గొనగా, పట్టణానికి చెందిన ఉదండ్రావు రమణబాబు టాప్ 10లో విజేతగా నిలిచి, హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు, డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్, కొల్లి రమావతి గురువారం విజేత, రమణబాబును అభినందిస్తూ ప్రశంసా పత్రం అందచేశారు.

వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా చంద్రభూషణ గుప్తా

విశాలాంధ్ర-నరసన్నపేట: వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా, మేజర్ పంచాయితీ మాజీ వైస్ సర్పంచ్, సుడా మాజీ ఛైర్మన్ ప్రతినిధి, కోరాడ చంద్రభూషణ గుప్తా ఎంపికైనారు. రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డిప్యూటీ సి.ఎం, ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసి, నియోజకవర్గ యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య ఆశీస్సులతో గుప్తాకు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమించారు. ఈ విషయమై గుప్తా మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. అలాగే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే, కృష్ణదాస్‌కు, పోలాకి జెడ్పీటిసి, డా.కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలియచేశారు.

రసాయన రహిత కూరగాయల పై అవగాహన

విశాలాంధ్ర-టెక్కలి: మహిళా మండల సమాఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన రసాయన రహిత కూరగాయ లను సిబ్బంది ప్రదర్శన పెట్టారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలు, పువ్వులు, ఆకుకూరలను స్థానికు లకు విక్రయించారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలు తినడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది షణ్ముఖ, బాలకృష్ణ, అశోక్ ఉన్నారు.